

పరిగి: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ లక్ష్మీకుమారి



పెద్దేముల్ : బండపల్లిలో మాట్లాడుతున్న తాండూరు ఏడీఏ రుద్రమూర్తి



బొంరాస్‌పేట: దుద్యాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో

# నాసిరకం, నకిలీ విత్తనాలు కొనుగోలు చేయొద్దు

- ఊరూరా రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు
- ప్రభుత్వ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి
- రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలి
- పలు ఎరువుల, మందుల దుకాణాల్లో తనిఖీలు

పరిగి మే 31: రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని వ్యవసాయ శాఖ పరిగి ఏడీఏ లక్ష్మీకుమారి సూచించారు. శుక్రవారం పరిగి మండలం మాదారం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పత్తి విత్తనాలు లైసెన్సు గల డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని, వాటికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాల్సిందిగా చెప్పారు. ఎంఆర్‌పీ ధర కంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు విక్రయిస్తే వారి వద్ద కొనుగోలు చేయరాదని, తమకు సమాచారం అందించాలని రైతులకు ఏడీఏ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రభాకర్‌రెడ్డి, ఏఈవో పాల్గొన్నారు.

**పెద్దేముల్:** ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని తాండూరు ఏడీఏ రుద్రమూర్తి సూచించారు.శుక్రవారం మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా మండల కేంద్రంలోని ఎరువులు, మందుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి విత్తన రకాలన్నీ కూడా ఒకే తరహా దిగుబడులు వస్తాయని, రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు, చీడ పీడల నివారణ ద్వారా అధిక దిగుబడిని పొందవచ్చన్నారు. ఒకే రకమైన విత్తనాల కొనుగోళ్ల కోసం రైతులు పోటీ పడాల్సిన అవసరం లేదన్నారు. లూజు విత్తనాలను రైతులు కొనుగోలు చేయరాదన్నారు. ఎవరైనా అటువంటి కార్యక్రమాలను పాల్పడితే వారి వివరాలను స్థానిక వ్యవసాయ అధికారులకు, పోలీసులకు తెలియజేయాలని వివరాలు తెలిపిన వారి గురించి గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రతి కొనుగోలు పై తప్పకుండా రసీదును పొందాలని, ఆ రసీదును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రపరుచు కోవాలన్నారు. కార్యక్రమంలో పెద్దేముల్ క్లస్టర్ ఏఈవో వినయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ స్వరూప

**బొంరాస్‌పేట :** విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం దుద్యాలలో ఏఈవో మొహియొద్దీన్ అవగాహన కల్పించారు. రైతులు నాసిరకం, నకిలీ విత్తనాలు కొనుగోలు చేయరాదని, వ్యవ సాయ శాఖ ద్వారా నియమించబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొన్న తరువాత వాటికి రసీదు తీసుకో వాలని, పంట దిగుబడి వచ్చే వరకు రసీదులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోరాదన్నారు. కాగా మండలంలోని ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలలో అన్ని రకాల రికార్డులను డీలర్లు సక్రమంగా నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి అనురాధ సూచించారు. శుక్రవారం ఆమె బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని బొంరాస్‌పేట, తుంకిమెట్ల, దుద్యాల, బాపల్లితండాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాలలో ఎరువులు, విత్తనాలు రైతులకు అమ్మిన తరువాత వాటిని రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా, ఎరువుల స్టాక్ సరిగ్గా ఉందా లేదా అనే విషయాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో అనురాధ మాట్లాడుతూ డీలర్లు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు

**వికారాబాద్:** నకిలీ విత్తనాల నివారణకు కలిసి కట్టుగా కృషి చేద్దామని ఏడీఏ స్వరూప అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణ పూర్ రైతు వేదికలో వికారాబాద్ డివిజన్ అధికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో వ్యాపార స్థులకు అవగాహన కార్యకక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు గ్రామాల్లోకి రాకుండా చూడాలన్నారు. రైతులు ఒకే రకం విత్తనం కాకుండా అన్ని రకాలు తీసుకొని దిగుబడి పొందవచ్చునని తెలిపారు. డీలర్లు ఎవరైన విత్తనాలు అమ్మితే బిల్లు తప్పని సరిగా రసీదు ఇవ్వాలన్నారు. పత్తి ప్యాకెట్లు అమ్మిన రైతుల వివరాలు తప్పని సరిగా వారి రిజిస్టర్‌లో రాసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగ రాజు, వివిధ మండలాల ఏవోలు, కొత్తగడి క్లస్టర్ ఏఈవో అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం కోసం ఎదురు చూపు..

### గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి



కులకచర్ల, మే 31: గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తన కుమారుడిని రక్షిం చుకోవడానికి దాతలు సహకరించాలని కుల కచర్ల మండలం ఘనాపూర్ గ్రామానికి చెం దిన గజ్జి బీమయ్య వేడుకుంటున్నాడు. తన కుమారుడు దిలీప్‌కుమార్(4)కు గుండె ఆపరేషన్ బైపాస్ సర్జరీ చేయాలని డాక్టర్లు తెలియజేశారని తెలిపారు. వెంటనే సర్జరీ చేయడానికి వీలుకాదని, గుండె వాపు తగ్గాలంటే మరో ట్రీట్‌మెంట్ చేయాలని డబ్బులు ఖర్చు అవుతాయని డాక్టర్లు తెలిపారన్నారు. బైపాస్ సర్జరీ కోసం, ట్రీట్‌మెంట్‌కోసం రూ. ఐదులక్షల వరకు ఖర్చు అవుతుందని ఇప్పటికే లక్షవరకు ఖర్చు అయ్యిందని తెలిపారు. ముంబైలో లేబర్‌గా పని చేస్తున్న తాను ఈ ఖర్చును భరించలేనని దాతలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం మెడిక్యూర్ హాస్పిటల్ హైటెక్ సిటీ పక్కన ఉమెన్ చైల్డ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దాతలు 9594679677 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## మండలానికి చేరిన పాఠ్య పుస్తకాలు



బొంరాస్‌పేట, మే 31 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలు శుక్రవారం జిల్లా గోదాము నుంచి మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాల యా నికి చేరుకున్నాయి. ఏటా పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను, నోటు పుస్తకాలను మండ లాలకు సరఫరా చేస్తుంది. జూన్ 12వ తేదీన పాఠశాలలు తెరిచిన రోజే ఉపా ధ్యాయులు ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను అందజేస్తారు. రెండేండ్ల నుంచి పాఠ్య పుస్తకాలను పార్ట్-1, పార్ట్-2 అని రెండు భాగాలుగా విభజించి విద్యార్థులకు అందజేస్తున్నారు. పార్ట్-1 పాఠ్య పుస్తకాలను పాఠశాలల పునఃప్రారంభం రోజు అందజేస్తుండగా, పార్ట్-2 పాఠ్య పుస్తకాలను దసరా సెలవుల తరువాత పంపిణీ చేస్తారు

## పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయాలి



డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న ఎస్‌టీయూటీఎస్ నేతలు

కొడంగల్, మే 31: పదోన్నతులు లేక 25 సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా వరకు ఉన్నారని, వీరు పదవీవిరమణకు దగ్గరలో కూడా ఉన్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం తెలంగాణ(ఎస్‌టీయూటీఎస్) జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం కొడంగల్‌కు విచ్చేసిన డీఈవో రేణుకాదేవికి ఎస్‌టీయూటీఎస్ తరపున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పదోన్నతులు, బదిలీలు లేకపోవడం వల్ల ఒకే పాఠశాలల్లోనే ఉపాధ్యాయులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. పదోన్నతుల వల్ల రిటైర్మెంట్‌కి సమీపంలో ఉన్న వారికి కొంత లాభం చేకూరుతుందన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల కోడ్ ముగుస్తుందని, జూన్ 5 నుంచి 12లోపు పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ముగిస్తే కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి సెలవులు ముగిసే లోపు పదోన్నతులు, బదిలీల ప్రక్రి యపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా వేసవి సెలవుల్లో పాఠశాలల్లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు విధులు నిర్వహిస్తున్నారని వారికి సంపాదిత సెలవులను మంజూరు చేయాలని కోరారు.

### ఉపాధ్యాయులకు సమ్మర్ ఈఎల్ లు మంజూరు చేయాలి

బొంరాస్‌పేట, మే 31 : అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల కోసం విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు వేసవి సంపాదిత సెలవులు మంజూరు చేయాలని మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు బొంరాస్‌పేట, దుద్యాల మండలాల ప్రత్యేకాధికారులు రాంరెడ్డి, మోజస్‌లకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేటపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యారని, విధులకు హాజరైనన్ని రోజులు వేసవి ఈఎల్స్ మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్, పీఆర్‌టీయూ, తపస్ నాయకులు గోపాల్, అనిల్, జలంధర్‌రెడ్డి, బాకారం చంద్రశేఖర్, జీహెచ్‌ఎం హరిలాల్, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి



కొడంగల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రాంరెడ్డి

కొడంగల్, మే 31: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల వారీగా పనులు ఏ స్థాయిలో జరిగాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బడి బాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, చదువుకునే ప్రతి చిన్నారి పాఠశాలలో చేరే విధంగా పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఎంఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దోమ: సమావేశంలో మాట్లాడుతున్న అధికారి హన్మంత్‌రావు

**కులకచర్ల:** అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు నాణ్యతగా నిర్వహిస్తూ త్వరగా పూర్తి చేయాలని డీఈ హన్మంతు సూచించారు. శనివారం చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ అరుణ, సీఆర్‌పీ విజయ్, వీవోఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కులకచర్ల :మరికల్‌లో పనులను పరిశీలిస్తున్న డీఈ హన్మంతు

**దోమ:** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రతి పాఠశాల చైర్మన్, హెచ్‌ఎంలు ప్రత్యేక కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి హన్మంత్‌రావు, ఎంఈవో హరిశ్చందర్ అన్నారు. దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై శుక్రవారం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పాఠశాలల చైర్మన్లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులు సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో జరిగే పనులను పాఠశాలలు ప్రారంభించే లోపు పూర్తి చేయడంతో పాటుగా బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సురేశ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సిఆర్పీలు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు

బొంరాస్‌పేట, మే 31 : ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన బొంరాస్‌పేట మండల ఈనాడు విలేకరి వెంకటయ్య కుటుంబానికి కొడంగల్, బొంరాస్‌పేట మండలాలకు చెందిన టీయూడబ్ల్యూజే నాయకులు శుక్రవారం రూ.31 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా నాయకుడు శ్రీకిషన్‌రావు మాట్లాడుతూ మీడియా అకాడమీ నుంచి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేస్తామన్నారు. మండలంలో ప్రజల సమస్యలను అనేక కథనాల రూపంలో రాసి ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేశాడని, వెంకటయ్య మృతి బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు అనంతప్రసాద్, పృథ్వీరాజ్, పకీరప్ప, రమేశ్, నర్సింహులు, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్, గోపాల్, శ్రీకాంత్, నరేశ్, ఆనంద్, అంజిలయ్య, రఘు పాల్గొన్నారు.

## ఈ నెల ఆరు నుంచి వృత్తి సంఘాల ఎన్నికలు

వికారాబాద్, మే 31 : జిల్లాలో వృత్తి పరమైన సంఘాల ఎన్నికలకు ప్రతిపాదనలు వచ్చినట్లు జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఎన్నికల ప్రతి పాదనలు అందాయన్నారు. ఇందులో భాగంగా గొర్ల పెంపకం దారుల సహకార సంఘాలు (22), కల్లు గీత కార్మిక సంఘాలు (10), మత్స్య సహకార సంఘాలు (7) తో పాటు ఇతర ఒక సంఘాన్ని కలుపుకొని జిల్లాలో మొత్తము 40 సంఘాల ప్రతి పాదనలు వచ్చాయని తెలిపారు. ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు.జూన్ 6 నుంచి జూన్ 28 వరకు ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికలను అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె. చంద్రయ్య, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఏం.డి. అజ్మత్ పాషా , జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. నాగ శివకుమారి పర్యవేక్షిస్తారు.

## బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత



సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగిస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, మే 31 : తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తొమ్మిది మంది సెల్ ఫోన్ లను సీఈఐఆర్ ద్వారా స్వాధీనం చేసుకొని శుక్రవారం వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగరాజు బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తొమ్మిది సెల్ ఫోన్ల విలువ సుమారు రూ. రెండు లక్షలు ఉంటుందన్నారు. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్నా, దొంగలించబడినా బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ను వినియోగించుకొని, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

యాలాల, మే 31: అధిక దిగుబడికి నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని ఎరువుల, మందుల దుకాణాలను నిత్యం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. రైతులు డీలరు నుంచి రసీదు తప్పకుండా తీసుకోవడమే కాకుండా వ్యవసాయ శాఖ అనుమతి పొందిన డీలర్లు, దుకాణాల యజమానుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రసీదుపై కంపెనీ పేరు, విత్తన రకం, లాట్ నంబర్, డీలర్ సంతకం తప్పకుండా ఉండేలా చూడాలన్నారు. విత్తనాలు విత్తిన తర్వాత ప్యాకెట్లను భద్రపరచాలన్నారు. ఎవరైనా లూజు విత్తనాలను విక్రయిస్తుంటే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

## ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా వెంకన్‌గౌడ్



బొంరాస్‌పేట, మే 31 : బొంరాస్‌పేట మండల పరిషత్ ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా సూపరిం టెండెంట్ వెంకన్‌గౌడ్‌ను నియమిస్తూ జడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో శ్రీదేవి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఆమె స్థానంలో సూపరింటెండెంట్‌గా ఉన్న వెంకన్ గౌడ్‌ను ఇన్‌చార్జి ఎంపీడీవోగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## గుట్కాలు పట్టివేత..కేసు నమోదు

పరిగి, మే 31 : గుట్కాలు, పాన్ మసాలాలు, పొగాకు ఆధారిత ఉత్పత్తులు విక్రయించడం, తయారు చేయడం నిషేధించిన నేపథ్యంలో శుక్రవారం పరిగిలోని పాన్‌షాపులను ఎస్‌ఐ సంతోష్ తనిఖీ చేశారు. పట్టణంలోని పలు పాన్‌షాపులలో తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అఫ్జల్ కాంప్లెక్స్ సమీపంలో గల నర్సింహులు పాన్‌షాప్‌లో రూ.4వేల విలువ చేసే గుట్కాలు లభించినట్లు ఎస్‌ఐ సంతోష్ తెలిపారు. పరిగిలోని సాయిరాంనగర్‌లో నివాసముండే బొంపల్లి నర్సింహులు ఈ పాన్‌షాప్‌లో గుట్కాలు విక్రయిస్తుండగా లభించాయని పేర్కొన్నారు. గుట్కాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెద్దేముల్, మే 31 : విద్యుత్ ఉప కేంద్రంలో వివిధ రకాల మరమ్మతులు ఉన్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పెద్దేముల్, కోట్‌పల్లి మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగనున్నదని తాండూరు విద్యుత్ డీఈ భానుప్రసాద్, ఏడీఈ ఆదినారాయణలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CAUTION NOTICE**

The Public in general is hereby informed that our Client **M/s. Mahadhaatri Townships Private Limited., represented by its Managing Director: Sri. Gopidesi Sai Shiva Sharath** entered into an **Agreement of Sale** to purchase the Agriculture Dry Land in **Survey No. 106 (part), admeasuring Acre. 00-37 Guntas, situated at Pedda Toopra-Village and Grampanchayat, Shamshabad - Mandal, Ranga Reddy District., from its absolute owner and possessor Chitikkela Ramesh, S/o. Chitikkela Jangaiah** and paid a substantial amount as earnest money.

It has come to **our Client's Knowledge that our Client's Vendor Chitikkela Ramesh** is trying to alienate the said Agriculture Land to third parties thereby suppressing the execution and existence of the aforesaid Agreement of Sale in favor of our Client;hence this Notice is issued to inform the General Public not to deal with or enter into any kind of transaction/s for the aforesaid Agricultural Land with the aforesaid **Smt. Nallola Sunitha** in any manner; and despite this Caution Notice, if any person/s deals with the said person and property, they will be doing so at their own risk and the same will not bind upon our Client.

Sd/- **PUNNA RAVI,**
ADVOCATE & ASSOCIATES
#H.No.11-9-101, Laxmi Nagar Colony, Road No.1, Kothapet, Hyderabad-102.
Cell: 9959910949, 9030010949

## 'బడిబాట' పకడ్బందీగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి జ్యోతీ పద్మ సమావేశానికి హాజరైన ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, సీఆర్పీలు

పెద్దేముల్, మే 31: బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్,జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి జ్యోతీ పద్మ అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బడిబాటపై ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ ఏపీఎం, సీసీలు, సీఆర్పీలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను తెలుపుతూ తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు.

అదే విధంగా అన్ని పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతులను జూన్ 5 వరకు పూర్తి చేయాలని, పనుల్లో,విధుల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఆవిష్కరించాలని,ఎక్కువ గ్రామాలు స్పెషల్ ఆఫీసర్లకు ఉంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమ నిబంధనలను పాటిస్తూ జెండాలను గ్రామాల్లో ఆవిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జర్నప్ప,పీఆర్ ఏఈ సిద్ధార్థ,ఇందూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సింగ్‌రావు, సీడీపీవో లక్ష్మీ, సూపర్‌వైజర్లు రాణి,పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు రాజశేఖర్,ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు,పంచాయతీ కార్యదర్శు లు, ఐకేపీ ఏపీఎం బాలయ్య, సీసీలు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి

పరిగి టౌన్, మే 31 : దళితుడిపై దాడి చేసిన అగ్రకులానికి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని పరిగి మండల పరిధిలోని రుక్కుంపల్లి గ్రామానికి చెందిన దళితులు పోలీసులను కోరా రు. గత నెల 28న గ్రామంలో పోచమ్మ బోనాల సందర్భంగా సౌండ్ బా క్సులు పెట్టామని సాయంత్రం వాటిని తీసుకరావడానికి వెళ్తే గ్రామానికి చెందిన రొయ్యాల హనుమంతు, సురే శ్, కృష్ణ తనను కులం పేరుతో దూ షించి తలపై కొట్టారని హరిజన్ మొగు లయ్య తెలిపారు. దీంతో తలకు కుట్లు పడ్డాయన్నారు. అదే రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని వారు వాపో యారు. చెప్పారు. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962